A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)


సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 176 శనివారం 27 జనవరి 2024 పేజీలు 4. వేల :4 /

## పొత్తు ధర్మంపై చంద్రబాబును

# నిలదీసిన పవన్.!



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 26:

ఏపీలో ఎన్నికల వేళ పొత్తుల్లో కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. పొత్తు ధర్మం పై పవన్ నిలదీసారు. తొలి సారిగా చంద్రబాబు నిర్ణయాలను ప్రశ్నించారు.ముఖ్యమంత్రి పదవిపై లోకేష్ చేసిన వ్యాఖ్యల పైన తొలి సారి స్పందించారు. అదే సమయంలో సీఎం పదవి గురించి తాను చెప్పదలచుకున్నది చెప్పారు. సీట్ల గురించి స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. ఈ సమయంలో బీజేపీ పాత్ర కీలకంగా మారుతోంది. ఇక, ఇప్పుడు చంద్రబాబు ఏం చేస్తారనేది ఆసక్తిని పెంచుతోంది.

పవన్ కల్యాణ్ పొత్తు ధర్మం పై చేసిన వ్యాఖ్యల సంచలనంగా మారాయి. టీడీపీ అధినేత చంద్రబాబు అరకు, మండపేట అభ్యర్దుల ప్రకటన పైన పవన్ అభ్యంతరం వ్యక్తం చేసారు. వచ్చే ఎన్నికల్లో ఈ రెండు సీట్ల నుంచి జనసేన పోటీ చేయాలని భావించింది. ఈ రెండు నియోజకవర్గాల నుంచి నేతలు పవన్ వద్ద టీడీపీ తమ అభ్యర్దులను ఏకపక్షంగా ప్రకటించటం పైన ఆవేదన వ్యక్తం చేసారు. దీంతో, వారికి తాను క్షమాపణలు చెప్పినట్లు పవన్ వెల్లడించారు. టీడీపీకి టిట్ ఫర్ టాట్ అన్నట్లుగా పవన్ రెండు సీట్లను ప్రకటించారు. రాజోలు, రాజానగరం నుంచి తమ అభ్యర్దులు పోటీ చేస్తారని పవన్ ప్రకటించారు. ఇదే సమయంలో లోకేష్ చేసిన వ్యాఖ్యలపైనా మౌనం వహించానని చెప్పుకొచ్చారు. సీఎం సీటు షేరింగ్ ఆలోచనే లేదని లోకేష్ తేల్చి చెప్పారు. ఈ విషయం పైన తాను మౌనంగా ఉన్నానని, పొత్తు కోసమే మాట్లాడలేదని పవన్ చెప్పుకొచ్చారు. పరోక్షంగా తాను సీఎం రేసులో ఉన్నాననే సంకేతాలు కేడర్ కు ఇచ్చారు. ఇదే సమయంలో స్థానిక ఎన్నికల్లోనూ మూడో వంతు సీట్లు కోరుతామని పవన్ స్పష్టం చేసారు. దీని ద్వారా పవన్ వచ్చే ఎన్నికల్లో మూడో వంతు సీట్లు కోరుతున్నారని..ఇదే విషయం కేడర్ కు సంకేతాలు ఇచ్చారని పార్టీ నేతలు చెబుతున్నారు. 50, 60 సీట్లు తీసుకోమంటూ తనకు సూచనలు వస్తున్న అంశాన్ని పవన్ వివరించారు. దీని ద్వారా పవన్ పెద్ద మొత్తంలోనే సీట్లు ఆశిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. ఇప్పటికే పవన్ 35 సీట్ల పైన కసరత్తు పూర్తి చేసారు. టీడీపీ అంచనా వేస్తున్నట్లుగా 15-20 సీట్లు ఇస్తే తాను స్వీకరించేందుకు సిద్దంగా లేననే విధంగా పవన్ రిపబ్లిక్ డే నాడు పవన్ కల్యాణ్ టీడీపీకి స్పష్టమైనం సంకేతాలు ఇచ్చారు.

## ఎన్నికల సమయంలో కులగణన ఎందుకు చేస్తున్నారో సమాధానం చెప్పాలి.?

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 26:

ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలోనే రాష్ట్రంలో ఎందుకు కుల గణన నిర్వహించాలని అనుకుంటున్నారని ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని ప్రశ్నించారు జనసేనాని పవన్ కళ్యాణ్.కుల గణన అంశంపై తనకున్న సందేహాలను ఒక లేఖ ద్వారా రాసి జగన్‌ను తిట్టకుండా సమాధానం చెప్పాల్సిందిగా కోరారు.



పవన్ కళ్యాణ్ అడిగిన 12 ప్రశ్నలు ఇవే

1.ఈ కుల గణన ఉద్దేశం మీకు ఎన్నికల ముందే ఎందుకు వచ్చింది?

2.ఈ ప్రక్రియ కారణాలు వివరిస్తూ ఎందుకు ఏ విధమైన ప్రభుత్వ పరమైన గెజిట్ నోటిఫికేషన్ రిలీజ్ చేయలేదు?

3.ఇది రాజ్యాంగం మా అందరికీ ఆర్టికల్ 21 ప్రకారం చెప్పిన వ్యక్తిగత గోప్యత, భద్రత, స్వేచ్ఛ హరించడం కాదా?

4.కులగణన మీ ఉద్దేశమైతే.. ఉపకులం, ఆదాయం, భూమి యాజమాన్య వివరాలు, కోళ్లు, మేకలు, ఆవులు, గేదెలు ఈ వివరాలన్నీ ఎందుకు?

5. బిహార్ ప్రభుత్వం చేసిన కులగణన సుప్రీంకోర్టులో ఉన్న నేపథ్యంలో కోర్టు తీర్పు ప్రకటించక ముందే మీరు స్వీయ ప్రయోజనాలకు ప్రజా ధనాన్ని ఎందుకు వేస్ట్ చేస్తున్నారు?

6. జనగణన ఒక సంక్లిష్టమైన ప్రక్రియ. ఎంతో మంది నిపుణుల సమక్షంలో చేయవలసిన ప్రక్రియ. మీ వాలంటీర్లకు కుల గణన చేసేందుకు సామర్థ్యం ఉందని ఎలా నిర్ధారించారు?

7. ఇటువంటి డేటా సేకరణ ప్రక్రియ గతంలో కేంబ్రిడ్జ్ అనలిటికా చేసినప్పుడు అది ఏ విధంగా సమాజంలో అశాంతిని, అల్లర్లకు ప్రేరేపించాయి అనే విషయం మీకు తెలీదా? వాటిని ఎన్నికల కోసం స్వీయ ప్రయోజనాలకు ఎలా వాడుకున్నారో మాకు తెలీదనుకుంటున్నారా?

8. ఇవన్నీ మీ అధికార దాహానికి ప్రతీక కాదా? ఒక వేళ మీ ఉద్దేశం ఇది కాకపోతే.. మీరు తీసుకున్న డేటా దుర్వినియోగం కాకుండా మీరు తీసుకుంటున్న జాగ్రత్తలు ఏంటి?

9. ప్రజల నుంచి డేటా సమ్మతి అనేది మీరు ఎలా తీసుకుంటున్నారు? అందరూ మీ నియంతృత్వానికి తల వంచుతారని అనుకుంటున్నారా?

10. ప్రభుత్వ వనరులు, ప్రభుత్వ యంత్రాంగాన్ని మీ స్వీయ ప్రయోజనాలకు వాడుకోవడం, దేశ రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవటం కాదా?

11. వాలంటీర్ల ద్వారా ప్రభుత్వం సేకరిస్తున్న కుల గణన వివరాలు ఏ కంపెనీ ద్వారా భద్రపరుస్తారు అనే అంశంపై శ్వేత పత్రం విడుదల చేయాలి?

12. జగన్ చేస్తున్న రాజ్యాంగ వ్యతిరేక కార్యక్రమాలపై రాజకీయంగానే న్యాయపరమైన మార్గాలను కూడా విశ్లేషించే దిశగా ఆలోచిస్తాం



## నిలిచిపోయిన వైయస్సార్ ఆరోగ్యశ్రీ సేవలు..

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 26: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనపై ఆరోగ్య సేవలు నిలిచిపోయాయి. ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు ప్రభుత్వం భారీగా బకాయిలు చెల్లించాల్సి ఉంది.వీటిని చెల్లించకపోవడంతో గురువారం నుంచి ఈ సేవలను ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులు నిలిపివేశాయి. దీంతో ఏపీ సర్కారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పలు ఆస్పత్రుల లైసెన్సులు రద్దు చేస్తుంది. ఈ కోవలో సీఎం జగన్ సొంత జిల్లా కడపలో ఏకంగా 17 ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకుంది.

ప్రస్తుతం ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు రూ.1200 కోట్ల బకాయిలను చెల్లించాల్సివుంది. వీటిని విడుదల చేయాలని ఆస్పత్రి యాజమాన్యాలు ఎప్పటి నుంచో కోరుతున్నాయి. ఈ విషయంపై గత 20 రోజులుగా చర్చలు జరుగుతున్నాయి. అయితే ప్రభుత్వం వైపు నుంచి ఏమాత్రం సానుకూల హామీ రాకపోవడంతో ఆగ్రహించిన ఆస్పత్రుల యాజమాన్యం.. గురువారం నుంచి వైద్య సేవలను నిలిపివేశారు.

సీఎం జగన్ సొంత జిల్లా కడపలో కూడా ప్రభుత్వానికి ఆస్పత్రుల యాజమాన్యాలు తేరుకోలేని షాకిచ్చాయి. కడపలోని 18 ఆస్పత్రులకు గానీ, 17 ఆస్పత్రులు ఈ ఆరోగ్య శ్రీ సేవలను నిలిపివేశాయి. ఆరోగ్య శ్రీ పథకం కింద సేవలను నిలిపివేస్తున్నట్టు ప్రకటన బోర్డులు పెట్టాయి. దీంతో ఆయా ఆస్పత్రులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రభుత్వం.. ఆ 17 ఆస్పత్రుల లైసెన్సులు రద్దు చేస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు, రాజమండ్రిలో 14, విశాఖపట్టణంలో నాలుగు ఆస్పత్రులకు లైసెన్సులను ఆరోగ్య శ్రీ ట్రస్ట్ సస్పెండ్ చేసింది.



## వైసీపీ టికెట్ దక్కిన నేతల్లోను

# భయం వెంటాడుతోందా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 26:

వైసీపీ తరపున వచ్చే ఎన్నికలకు సంబంధించి దాదాపు టికెట్లు దక్కించుకున్న నాయకులకు కునుకు పట్టడం లేదు. కొన్నాళ్ల కిందట వరకు..తమకు టికెట్ దక్కుతుందా? లేదా? అని నాయకులకు నిద్ర పట్టేది కాదు. కానీ, ఇప్పుడు టికెట్ దక్కిన తర్వాత కూడా.. వారికి నిద్ర కరువవుతోంది. దీనికి కారణం.. కేడర్. వచ్చే ఎన్నికల్లో ఎంత ఉద్ధండుడైన నాయకుడైనా గెలుపు గుర్రం ఎక్కాలంటే.. కేడర్ సహకారం అవసరం. కానీ, ఆ కేడరే ఇప్పుడు వారికి సెగ పెడుతోంది.

ఒకవైపు.. ప్రతిపక్షాల రగడతోనే ఇబ్బందులు పడుతున్న నాయకులకు సొంత కేడర్ కూడా సహకరించని పరిస్థితి ఏర్పడింది. దీనికి కారణం.. ఆయా నియోజకవర్గాల్లో సిట్టింగులకు సీటు దక్కక పోవడం.. వారి చేతిలోనే కేడర్ ఉండడం.. వారంతా టికెట్లు ఆశించి భంగ పడడం... దీంతో కేడర్ను కనుసైగలతోనే శాసించి కొత్తవారికి సహకరించకుండా దూరం పెడుతున్న పరిణామాలు.. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో నూ కనిపిస్తున్నాయి. ఉదాహరణకు కొండపి లో మంత్రి ఆదిమూలపు సురేష్ కు టికెట్ కన్ఫర్మ్ చేశారు. కానీ, ఇక్కడి కేడర్ అంతా మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కనుసన్నల్లో పనిచేస్తోంది. కానీ, బాలినేని విషయంలో వైసీపీ వ్యవహారం వివాదంగా నడుస్తోంది. దీంతో కేడర్.. ఆదిమూలపు మాటను పట్టించుకో వడం లేదు. ఆయనకు టికెట్ ఇచ్చి.. పదిహేను రోజులు అయినా.. కేడర్ ఆయన సమావేశాలకు రావడం లేదు. దీంతో తాను నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ఎర్రగొండపాలెం నుంచి ప్రత్యేక బస్సులు పెట్టి.. కేడర్ను తరలించుకునే పరిస్థితిలో మంత్రి ఉన్నారు.

ప్రత్తిపాడు ఎమ్మెల్యే కమ్ మాజీ మంత్రి మేకతోటి సుచరిత ను తాడికొండకు బదిలీ చేశారు. ఈమె పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఇక్కడి కేడర్.. మొత్తం ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ కు, ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీదేవి కి అనుకూలంగా రెండు వర్గాలుగా చీలిపోయింది. దీంతో సుచరితను ఎవరూ పట్టించు కోవడం లేదు. పోనీ.. ప్రత్తిపాడు నుంచి తెచ్చుకుందామన్నా.. అక్కడి నుంచి కూడా ఎవరూ రావడం లేదు. దీంతో నియోజకవర్గంలో ఏ కార్యక్రమం చేయాలన్నా.. డ్వాక్రా సంఘాల మహిళలే దిక్కు అవుతున్నారు.అయితే.. మీడియా ఎఫెక్టో వీరిని కూడా పిలవడం లేదు.

ఇక, అరకు ఎంపీగా ఉన్న గొట్టేటి మాధవిని అరకు అసెంబ్లీకి పంపించారు. ఇక్కడ కూడా ఆమెకు ఇదే పరిస్థితి ఏర్పడింది. ఈమె కార్యక్రమాలకు ఎవరూ రాకపోగా.. ఆయా కార్యక్రమాల్లో వ్యతిరేక నినాదాలు చేస్తూ.. బ్యానర్లు కడుతూ.. కేడర్.. సెగ పుట్టిస్తోంది. సహకరించండి మహాప్రభో అన్నా.. పట్టించుకునేవారు లేకుండా పోయారు. విజయవాడ వెస్ట్ లో.. షేక్ ఆసిఫ్కు టికెట్ ఇచ్చారు. కానీ, ఈయనది కార్పొరేటర్ స్థాయి. దీంతో ఆయనకు కీలక నేతలు దూరంగా ఉంటున్నారు. పైగా.. ఉదయం కార్యక్రమాలకు టిఫెన్ కూడా పెట్టడం లేదని.. ఆరోపణలు వస్తున్నాయి. ఇక్కడి ఎమ్మెల్యే కమ్ మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు ను సెంట్రల్ నియోజకవర్గానికి పంపించారు. అయితే.. చిత్రం ఏంటంటే.. వెల్లంపల్లికి కూడా ఇదే పరిస్థితి ఎదురవుతోంది. సెంట్రల్ నియోజకవర్గం కేడర్ అంతా.. ప్రస్తుత ఎమ్మెల్యే మల్లాది విష్ణు చేతిలోనే ఉంది. కానీ, ఆయనకు టికెట్ దక్కలేదు. దీంతో ఆయన తన కేడర్ను కట్టడి చేశారు. ఫలితంగా మల్లాది వర్గం.. వెల్లంపల్లికి దూరం పాటిస్తోంది. దీనిని ఊహించిన వెల్లంపల్లి.. నేరుగా ఎమ్మెల్యే ఇంటి తలుపే తడుతున్నారు. ఆయనను ప్రసన్నం చేసుకుని.. కేడర్ను దరిచేర్చుకునేందుకు నానా ప్రయాస పడుతున్నారు. ఇలా..అనేకనియోజకవర్గాల్లో పరిస్తితి నాయకులకు కంటిపై కునుకు పట్టనివ్వడం లేదు. ఈ నేపథ్యంలో నేరుగా సీఎం జగన్ జోక్యం చేసుకోవాలన్నది వారి విన్నపం. కనీసం అప్పుడైనా కేడర్ లైన్లో పడుతుందని ఆశిస్తున్నారు

## అడకత్తెరలో పోక చెక్కలా అన్నా చెల్లెలి మధ్య

# నలిగిపోతున్న విజయమ్మ..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 26:

సహజంగా ఎక్కడైనా ఇంట్లో ఉన్న అన్నా చెల్లెలు ఇద్దరు కలిసికట్టుగా ఉండాలని, ఐకమత్యంతో జీవించాలని తల్లిదండ్రులు కోరుకుంటారు. అన్నకు చెల్లి అండగా, చెల్లికి అన్న తోడుగా నిలబడాలని తల్లి ఆశిస్తుంది.కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో ఉన్న తాజా పరిస్థితులు, రాజకీయంగా కుటుంబంలో చోటు చేసుకున్న వివాదాలు విజయమ్మకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం అన్న చందంగా అన్నాచెల్లెళ్ల మధ్య పంచాయతీ రోడ్డెక్కితే అడకత్తెరలో పోక చెక్కలా విజయమ్మ నలిగిపోతున్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం వైయస్ జగన్, షర్మిల ను రాజకీయంగా ఏకతాటి మీద నడిపించే ప్రయత్నం చేశారు **మిగతాది 3లో...**



# రైతుల పంట రుణాలు రద్దు చేయాలి, మద్దతు ధరల చట్టం తీసుకురావాలి.

-కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.
-ఉపాధి హామీ పథకంలో కూలీల రేట్లు పెంచాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 26:

నంద్యాల పట్టణంలో రైతు సంఘం,సిఐటియు ,వ్యవసాయ కార్మిక సంఘం కౌలు రైతు సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ స్థానిక నూనెపల్లె ఓవర్ బ్రిడ్జి నుండి పద్మావతి నగర్ మీదుగా మున్సిపల్ ఆఫీస్ వరకు ట్రాక్టర్ అండ్ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ర్యాలీ అనంతరం మున్సిపల్ ఆఫీస్ ముందు జరిగిన సభ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సభను ఉద్దేశించి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి రమేష్ కుమార్, రాయలసీమ సాగునీటి సమితి కన్వీనర్ బొజ్జ దశరథరామి రెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం సుధాకర్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్, ప్రముఖ న్యాయవాది శంకరయ్య గారు మాట్లాడుతూ కేంద్రంలో గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ దేశంలోనే అభివృద్ధికి ముఖ్యపాత్ర వహిస్తున్నా వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందన్నారు. స్వామినాథన్ సిఫారసు అమలు చేయకుండా, రైతులకు గిట్టుబాటు ధర ,సబ్సిడీలు కల్పించకుండా పంట రుణాలు రద్దు చేయకుండా రైతుల ఆత్మహత్యల పెరుగుదలకు కారణమైంది. అలాగే కార్మికులకు నష్టం కలిగిస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికులకు అన్యాయం చేస్తుందన్నారు. కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మికుల కడుపు కొడుతుందన్నారు. ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ తగ్గించి ఉపాధి కూలీలకు ఈ చట్టాన్ని దూరం చేసే ప్రయత్నం చేస్తుంది. దేశవ్యాప్తంగా లక్షలాదిగా ఉన్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకుండా రుణాలు మాఫీ చేయకుండా వారి ఆత్మహత్యలకు కారణమవుతుంది. ఇలాంటి బడా కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని రైతులు, కార్మికులు ,వ్యవసాయ కూలీలు అధికారంలోకి రానికుండా పడగొట్టాలని వారు పిలుపునిచ్చారు. రాబోవు కాలంలో కార్మిక ,కర్షకులు తరపున పెద్ద ఎత్తున పోరాడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు రామచంద్రుడు ,నరసింహ, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మార్కు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు డేవిడ్ ,బంగారం, రత్నమయ్య ,నరసింహ నాయక్ ,స్వాములు, సిఐటియు జిల్లా నాయకులు గౌస్ ,లక్ష్మణ్, బాల వెంకట్, వెంకట లింగం, రైతు సంఘం నాయకులు ప్రసాదు, టి వెంకటేశ్వరరావు, సుబ్బరాయుడు,మరియు పెద్ద ఎత్తున రైతులు, కార్మికులు టాక్టర్, బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

# డిఎస్సీ నోటిఫికేషన్ సాధనకై 36 గంటల దీక్షను జయప్రదం చేయండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 26:
రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ విడుదల లో తీవ్ర జాప్యం నిర్వహిస్తుందని,రాబోవు రోజులలో ఈ ప్రభుత్వానికి శంకరగిరి మాన్యాలు తప్పవని, మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతూ డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో ఈనెల 27,28 న రెండు రోజులు 36 గంటల నిరహార దీక్షలు చేపట్టడం జరుగుతున్నదని రాష్ట్రంలోని డిఎస్సీ అభ్యర్థులు పాల్గొని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. శుక్రవారం నాడు 36 గంటల దీక్ష పోస్టర్ ను కార్యాలయం లో విడుదల చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి నిరుద్యోగుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి వున్న గడిచిన నాలుగు సంవత్సరాలలో ఒక్క నోటిఫికేషన్ అయిన వదిలేవాడు అన్నారు. ఇచ్చిన మాట కూడా నిలబెట్టుకోలేదు అన్నారు. పాదయాత్ర లో ఏటా డిఎస్సీ అన్నాడు ఒక్క డిఎస్సీ కూడా వదల లేదు. డిఎస్సీ విడుదల చేయాలని ఈ నెలలో ఒకసారి విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కార్యాలయం ముట్టడి చేయడం జరిగిందని,ఇంకొకసారి సిఎం క్యాంప్ కార్యాలయం ముట్టడి చేయడం జరిగిందని కానీ ప్రభుత్వం లో స్పందన లేదు అన్నారు. బొత్స సత్యనారాయణ సంక్రాంతి తర్వాత డిఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని చెప్పి సంక్రాంతి పోయిన కూడా ఇంత వరకు నోటిఫికేషన్ లేదు అన్నారు. నిరుద్యోగులు డిఎస్సీ నోటిఫికేషన్ కోసం ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారు అన్నారు. ప్రభుత్వం లో స్పందన లేకపోవడం తో డివైఎఫ్ఐ రేపు 27,28 న 36 గంటల దీక్ష కు పిలుపునివ్వడం జరిగిందని ఇప్పటికైనా ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వాలని లేకుంటే రాబోవు రోజులలో



ప్రభుత్వానికి శంకరగిరి మాన్యాలు తప్పవు అన్నారు. నిరుద్యోగ డిఎస్సీ అభ్యర్థులు 36 గంటల దీక్షలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాం అన్నారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు సంజయ్, మార్క్ స్టీవెన్, సాయి, రాఘవేంద్ర, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు

# నంద్యాల పార్లమెంట్ ప్రజలందరికీ ముందుగా 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.

-భారత రాజ్యాంగమును పరిరక్షించుకుందాం .
-జెండా ఆవిష్కరణ చేసిన నంద్యాల పార్లమెంట్ కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు శ్రీ లక్ష్మి నరసింహ యాదవ్.
-కాంగ్రెస్ పార్టీలోకి మహిళలు మరియు యువకుల చేరికలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 26:
శుక్రవారం నాడు నంద్యాల జిల్లా రాజీవ్ గాంధీ భవన్ నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించిన లక్ష్మి నరసింహ యాదవ్ గారు ఈ విధంగా లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగము ప్రకారము మన దేశంలో మరియు రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం జరగడం లేదు యస్సీ , ఎస్టీ , బీసీ మైనారిటీల పై ఎన్నో దాడులు జరుగుతున్నాయి మన దేశములో భిన్నత్వంలో ఏకత్వాన్ని చూడాలి ఇప్పుడున్న ప్రభుత్వాలు మతాల మధ్య చిచ్చు పెట్టి సునకనందం పొందుతున్నాయి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఈ రెండు ప్రభుత్వాలని గద్దె దింపాలని అలాగే కాంగ్రెస్ పార్టీనీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్న
ఈనెల 29వ తేదిన కర్నూల్ నగరంలోని తనిష్క్ కళ్యాణ మంటపంలో జరిగే రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి గారి ఉమ్మడి జిల్లాల విస్తృతస్థాయి సమావేశన్ని విజయవంతం చేయాలని కోరుతున్న .కొంత మంది మహిళలు మరియు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ గారి ఆధ్వర్యంలో కొంత మంది యువకులు మరియు మహిళలు పార్టీలో చేరారు వారికి జిల్లా అధ్యక్షులు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు పార్టీ లో చేరిన వారు సారమ్మ, సునీత , కళావతి , అరుణ కుమారి , అహమద్ , షేక్ బాషా , మరియు మిగతా నాయకులు చేరారు .
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల మోహన్ రావు, నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్యా , నంద్యాల నియోజకవర్గం కో ఆర్డినేషన్ సభ్యులు యస్ ఎం డి ఫరూఖ్ , జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ రెహ్మాన్ , నంద్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సికందర్ భట్ ,జిల్లా కార్యదర్శి కరిముళ్ళ , శ్రీశైలం నియోజకవర్గం కో ఆర్డినేషన్ సభ్యులు ఆసర్ ఇస్మాయిల్ , మహానంది మండల అధ్యక్షులు



శంసల్ , జిల్లా నాయకులు యస్ ఎం జిలానీ , సుల్తాన్ , నూర్ బాషా , రషీద్ , ప్రవీణ్ కుమార్, సుబ్బారాయుడు , మరియు మిగతా నాయకులు పాల్గొన్నారు.





# జాతీయ పండుగనే .. గణతంత్ర దినోత్సవం.

-బిజెపి కార్యాలయం...పాఠశాలల్లో జెండా ఆవిష్కరణ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 26:
దేశానికి రాజ్యాంగాన్ని అమలు చేసిన రోజు గణతంత్ర దేశంగా ప్రకటించుకొని జరుపుకునే జాతీయ పండుగ నే గణతంత్ర దినోత్సవం జరుపుకుంటారని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు. బిజెపి పార్టీ కార్యాలయం అవరణలో చిన్మయ ,ప్రగతి విద్యామందిర్,శ్యామ్ హై స్కూల్ లలో జండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి భారతీయుడికి ఆగస్ట్ 15, జనవరి 26 రెండూ ఎంతో ముఖ్యమైనవి అన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం నుంచి మనకు స్వాతంత్ర్యం వచ్చినరోజు,రాజ్యాంగ బద్ధంగా పూర్తి స్థాయి భారత ప్రభుత్వం ఏర్పడిన రోజన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన 1950 జనవరి 26 దినానికి గౌరవ సుచకంగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటాం అని పాఠశాలల్లో విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆట,పాటల్లో బహుమతులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కసెట్టీ కృష్ణమూర్తి,చంద్ర శేఖర్,నరసింహ గౌడ్,ఉపేంద్ర,లక్ష్మి రెడ్డి,స్వాతి,పద్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# సిరివెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రిపబ్లిక్ దినోత్సవం వేడుకలు. - డాక్టర్ .దివ్య.



ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల జనవరి 26:
జనవరి 26వ తేదీ శుక్రవారం. స్థానిక ఆరోగ్య కేంద్రం నందు 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు డాక్టర్ దివ్య డాక్టర్ ముఖేష్ సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డిఆధ్వర్యంలోనిర్వహించారు ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్మోహన్ రెడ్డి డాక్టర్ ముఖేష్ గణతంత్ర దినోత్సవం గురించి మాట్లాడుతూ 1947 బ్రిటిషనర్ల నుండి స్వాతంత్రము పొందిన తర్వాత 1950 సంవత్సరం జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చింది అని తెలిపారు. 1950 సంవత్సరం వరకు దేశరాజ్యాంగాన్నిఅధికారికంగా రూపొందించ లేదని 1950 తర్వాత పూర్తి రాజ్యాంగబద్ధమైన స్వేచ్ఛ స్వాతంత్రం సమానత్వం సౌభ్రాతృత్వముసర్వమాధికారములు సిద్ధించిన రోజనతెలిపారు .రాజకీయ సామాజిక ఆర్థిక సమానత్వం కలిగిన రోజని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని ముసాయిదా కమిటీ భారత రాజ్యాంగాన్ని రూపొందించిందని భారత రాజ్యాంగాన్ని గౌరవించడం స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన మన దేశ స్వాతంత్ర సమరయోధులకు నివాళులర్పించడం వారిని స్మరించుకోవడం స్వాతంత్ర దినోత్సవం రిపబ్లిక్ దినోత్సవం ఈ రెండు ఈవెంట్లు జాతీయ జెండాను గౌరవించడం అని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి సుమారు రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది అని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ పితామహుడు అని తెలిపారు. రాజరిక పాలన నుండి విముక్తి పొంది ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహించడం ఆర్థిక సామాజిక సమాన తలను తొలగించడం గణతంత్ర దినోత్సవం సూచిస్తుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ చే రెండు ప్రశంస పత్రాలు అందుకున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 26:
ప్రతి సోమవారము స్పందన అర్జిదారులకు ఆహారం పంపిణీ తో పాటుగా పర్యావరణ పరిరక్షణకు వివిధ కార్యక్రమాలు చేపట్టడం విద్యాసంస్థలలో ప్రథమ చికిత్స శిక్షణ మరియు ఉచిత మృతి క్యాంపు నిర్వహించడం రక్తదానంపై విశేషంగా సేవలందించడంతో నంద్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రెండు ప్రశంసా పత్రాలు అందుకోవడం జరిగిందని జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా కోశాధికారి డి నాగేశ్వరరావు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ డి రాజు నాయక్ ఈరోజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారని వారికి రెడ్క్రాస్ తరపున అభినందనలు తెలియజేస్తున్నాం అన్నారు.

# ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు... పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 26:
నంద్యాల జిల్లాలో ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల మైదానంలో, మున్సిపల్ కార్యాలయంలో, మాజీ సైనికుల కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో నంద్యాల శాసనసభ్యులు శిల్పారవిరెడ్డి పాల్గొన్నారు. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత దేశం ప్రపంచ దేశాల్లోకెల్లా సూపర్ పవర్ దేశంగా అభివృద్ధి చెందుతుందని, అందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముందుగా మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధులు టంగుటూరి ప్రకాశంపంతులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే మాజీ సైనికలు సంక్షేమ భవన్లో ఎమ్మెల్యే జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచంలోని అన్ని దేశాలకు భారత దేశం ఆదర్శంగా నిలిచిందన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో దేశంలోని ప్రజలు రాజ్యాంగ బద్ధంగా జీవిస్తున్నారంటే అది మన దేశ గొప్పతనం, స్వేచ్ఛావాయువులను పీల్చేందుకు త్యాగం చేసిన త్యాగధనుల గొప్పతనం అన్నారు. అతిపెద్ద రాజ్యాంగాన్ని రూపొందించుకొని రాజ్యాంగాన్ని అనుసరించి ఆ నడుచుకోవడం ఇతర



దేశాలకు ఆదర్శంగా, స్ఫూర్తిగా నిలిచామన్నారు. దేశాన్ని సూపర్ పవర్ గా మార్చేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని చేయిచేయి కలపాలని, ప్రగతి పథంలో నడిపించాలని కోరారు. ప్రధానంగా యువత దేశానికి వెన్నెముక లాంటి వారిని, చదువుతోనే దేశ భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్కరు చదువు యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని చదవాలని కోరారు. చదువు జాతీయ సంపద అన్నారు. నంద్యాల జిల్లాగా మారిన తర్వాత రాష్ట్రంలో అగ్రగామి జిల్లాగా ఉంచేందుకు ప్రతి అధికారి సహకారం అందించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రధానంగా విద్య, వైద్య, పరిపాల వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమం అందిస్తున్నారని తెలిపారు. పేదవారు అభివృద్ధి చెందాలంటే చదువు ప్రధానం అని అందుకు ప్రతి ఒక్కరిని చదువు అభ్యసించేందుకు ప్రోత్సహించాలన్నారు. దేశానికి



ప్రధాన వనరుగా విద్య ప్రాముఖ్యతను వహిస్తుందన్నారు. అలాగే మాజీ సైనికుల సంక్షేమ సంఘం కార్యాలయంలో మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న సైనికులకు, ప్రాణాలు అర్పించిన ప్రతి ఒక్కరికి నివాళులు అర్పించారు. వీరి సంక్షేమ కార్యాలయానికి స్థలం కేటాయించడం తను సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా. శశికళరెడ్డి, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాస్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మాజీ సైనిక సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు



## బాల అకాడమీ రవీంద్ర విద్యా సంస్థల యందు ఘనంగా జరుపుకున్న 75వ గణతంత్ర ఉత్సవాలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 26:
నంద్యాల పట్టణంలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో జనవరి 26వ తేదీన అనగా గురువారము 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత దేశనాయకుల చిత్రపటాలకు పూలమాలలను వేసి జాతీయ జెండాను ఎగురవేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గణతంత్ర దినోత్సవం మరియు మన రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని గురించి పౌరులుగా మన బాధ్యతలను గురించి పిల్లలకు అర్థమయ్యేలా తెలియజేశారు. విద్యార్థినీ,విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్యాలతో అందరినీ అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ.

### -ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన.

### -అట్టహాసంగా పోలీస్ కవాతు పరిశీలించిన నంద్యాల జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 26:
నంద్యాల పట్టణంలోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా అధికారులు. మొదటగా జిల్లా ఎస్పీ పోలీసు బలకాల నుండి గౌరవ వందనం స్వీకరించారు అనంతరం కలెక్టర్ గారు పోలీస్ అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకల



కొరకు పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించినారు. ఈ కవాతు రిహార్సల్స్ నందు ఆర్.ఐ సుధాకర్ పెరేడ్ కమాండర్ గా వ్యవహరిస్తూ పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించారు. పెరేడ్ కమాండర్ జిల్లా ఎస్పీ కి గౌరవ వందనం సమర్పించి, కవాతు పరిశీలన కొరకు ఆహ్వానించగా, ఎస్పీ పరేడ్ కవాతు పరిశీలన వాహనంలో పర్యటించి కవాతులో ఉన్న బలగాలను పరిశీలించి తిరిగి వేదిక వద్దక చేరుకొనగా, అనంతరం అతిధిగారి ప్రసంగం ముగిసిన అనంతరం ద్వితీయ పరేడ్ కమాండర్ పరేడ్ మార్చింగ్ నిర్వహించినారు.

ఆద్యంతం సాగిన ఈ కవాతు రిహార్సల్స్ లో పోలీస్ అధికారులు, ఏ ఆర్ పోలీసులు,సివిల్ పోలీసులు,హోంగార్డ్స్ సిబ్బంది, ఎన్.సి.సి ,స్కౌట్ విద్యార్థులు, పోలీస్ బ్యాండ్ వారి ప్రదర్శన కన్నుల



పండుగగా ఉందని, శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలలో నిర్వహించు కవాతు ఇంకా అద్భుతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ కొన్ని సూచనలు తెలియజేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిలు, పాఠశాల విద్యార్థులు హాజరవుతున్న నేపథ్యంలో ప్రతిష్టమైన భద్రతా చర్యలు తీసుకొని, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయంగా చేసుకుంటూ, గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీజి.వెంకట రాముడు గారు, ఏ ఆర్ అదనపు ఎస్పీ చంద్రబాబు, ఆర్ ఐ లు సుధాకర్ ,మంజునాథ్ ,శ్రీనివాసులు పాల్గొన్నారు

# అడకత్తెరలో పోక చెక్కలా అన్నా చెల్లెలి మధ్య నలిగిపోతున్న విజయమ్మ..!


వైయస్ విజయమ్మ. 2019 ఎన్నికలలో ఏపీలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి అటు విజయమ్మ, ఇటు వైఎస్ షర్మిల వైయస్ జగన్మోహన్ రెడ్డికి పట్టం కట్టారు.
ఫలితంగా ఏపీ సీఎంగా జగన్మోహన్ రెడ్డి పాలనా పగ్గాలు చేపట్టారు. ఆ తర్వాత పరిణామాలలో వైయస్ షర్మిలకు, వైయస్ జగన్ కు మధ్య రాజకీయ విభేదాలు చోటు చేసుకోవడంతో, వైయస్ షర్మిల తెలంగాణ రాష్ట్రంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ స్థాపించి రాజకీయాలను మొదలుపెట్టారు. ఏపీలో సీఎంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగించడంతో, కుమార్తె కు వైఎస్ విజయమ్మ అండగా నిలబడ్డారు.
తెలంగాణలో రాజకీయాలు చేసిన సమయంలో ఎక్కడ వైయస్ జగన్మోహన్ రెడ్డి టాపిక్ రాకుండా, ఒకవేళ ఎప్పుడైనా షర్మిల మాట్లాడినా వారిస్తూ, అడుగడుగునా పక్కనే ఉంటూ చాలా జాగ్రత్తగా ఈ వ్యవహారాన్ని వైయస్ విజయమ్మ డీల్ చేశారు. తెలంగాణ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసిన తర్వాత ఇక అనూహ్యంగా ఏపీలో కాంగ్రెస్ పగ్గాలు షర్మిలకు అప్పగించడంతో ఏపీలో అడుగుపెట్టిన షర్మిల అన్న జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. జగన్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. జగన్ కూడా షర్మిల పైన తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ ప్రచ్ఛన్న యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు. పదవి ఇవ్వకపోతేనే షర్మిల జగన్ విభేదిస్తున్నదని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో తాను జగన్ సీఎం అయిన తర్వాత ఏమీ అడగలేదని దీనికి సాక్ష్యం మా అమ్మ విజయమ్మే అని షర్మిల తాజాగా పేర్కొన్నారు.
తాను చెప్పింది తప్పని దమ్ముంటే వైసిపి నేతలు మా అమ్మ విజయమ్మతో చెప్పించాలని సవాల్ విసిరారు. ఇక ఇప్పటికే ఇద్దరు బిడ్డల మధ్య నలిగిపోతున్న విజయమ్మ ముందు ముందు ఈ వివాదం ఎక్కడ వరకు వెళుతుందోనని ఆందోళన పడుతున్నారని సమాచారం. ఎవరూ తగ్గకపోవటంతో ఆమె తీవ్ర వేదనకు గురవుతున్నారని సమాచారం.

# రాజ్యాంగం అమలైన పవిత్రమైన రోజు గణతంత్ర దినోత్సవం.

### స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల స్ఫూర్తి నేటి తరానికి తెలియజెప్పాలి

### రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు

పల్నాటి సాక్షి సత్తెనపల్లి :
ఎందరో పోరాటయోధుల ప్రాణ త్యాగాలతో వచ్చిన స్వాతంత్ర్యానంతరం, బాబాసాహెబ్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం అమలైన పవిత్రమైన రోజే గణతంత్ర దినోత్సవమని రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం 75వ రిపబ్లిక్ డే వేడుకలను పురస్కరించుకొని ముందుగా వైయస్ఆర్సీపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను రాష్ట్ర మంత్రి అంబటి ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. అనంతరం స్థానిక ఏరియా వైద్యశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య ,గణతంత్ర దినోత్సవాల స్ఫూర్తిని నేటి తరానికి తిరిగి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నాటి పోరాట యోధుల స్ఫూర్తితో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా, వైద్య, వ్యవసాయ రంగాలలో సమ్మిళిత, సంస్కరణల, పారదర్శక పాలనను చేస్తున్నారన్నారు. గతంలో తక్కువ మంది వైద్యులతో ఉన్న ఏరియా వైద్యశాలను ప్రస్తుతం పూర్తిస్థాయి వైద్యులు, వనరులు, వసతులతో ఆదర్శవంతంగా అభివృద్ధి చేశామన్నారు. గతానికి ప్రస్తుతానికి అభివృద్ధిలో బేరీజు వేసుకోవాలని సూచించారు. రెండు నియోజకవర్గాలకు చెందిన ఈ ఏరియా వైద్యశాలలకు అత్యధిక శాతం మంది పేద వర్గాల వస్తారని వారికి వైద్యులు సేవాభావంతో సేవలందించాలని



సూచించారు . మెరుగైన పనితీరు కనపరచాలని ఆకాంక్షించారు. ముందుగా జెండా వందనం చేసి ఏరియా వైద్యశాలలో ఉత్తమ పనితీరు కనబరిచిన సిబ్బందికి ఆయన ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ ,నియోజకవర్గ , మండల ,ప్రజా ప్రతినిధులు నాయకులు వైయస్ఆర్సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు, ఏరియా వైద్యశాల సిబ్బంది తదితరులు ఉన్నారు

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న యువ సర్పంచ్


కనిగిరి జనవరి 26
కనిగిరి మండలం యే రు వారి పల్లి వారి పల్లి గ్రామంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ దమ్ము వెంకటయ్య స్కూల్ %ఎ. వీ% ముంతాజ్ తో కలిసి జాతీయ జెండా ఎగరావేసి జెండా వందనం చేసారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ %ణ%. పెద్దన్న, మాజీ ఎంపీటీసీ రమణారెడ్డి,స్కూల్ చైర్మన్ బి. వెంకటరెడ్డి, మాజీ %వీజూ% నాగిరెడ్డి, సచివాలయ కన్వీనర్ ఆటో జగన్, మస్తాన్ కొండారెడ్డి, ఖాసీం, బత్తుల రవి మరియు విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజమండ్రి లో నేడు వ్యవస్థాపక అధ్యక్షులను కలిసిన జాతీయ మహిళా సహాయ కార్యదర్శి కె ఎస్ ఎన్ మల్లేశ్వరి

రాజమండ్రి
జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి అధ్యక్షురాలు మరియు జాతీయ సహాయ కార్యదర్శి కె ఎస్ ఎన్ మల్లేశ్వరి వ్యవస్థాపక అధ్యక్షులు బిహెచ్ సుమిత్రానందన్ ను కలిసి ఫిబ్రవరి 2 రెండో తారీఖు హైదరాబాదులో జరిగే సమావేశం మరియు మార్చి 24 నుండి జిల్లాల వారీగా జరిగే సమావేశాలు ఉగాది నాడు జరిగే జాతీయ సమావేశంపై చర్చించారు .ఆమె విలువైన సలహాలు సూచనలు తెలియజేశారు.

# ఏపీఎస్ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్‌కు ఉత్తమ సేవా అవార్డు

కనిగిరి జనవరి 26
ఎ.పి.ఎస్.ఆర్.టి.సి కనిగిరి డిపోలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ప్రజా రవాణా శాఖ ఉద్యోగి ఎస్. కొండయ్య కు ఉత్తమ సేవా అవార్డు ను ఒంగోలులో జరిగిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి సుధాకర్ చేతుల మీదుగా ఆయన శుక్రవారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఎ పి ఎస్ ఆర్ టి సి లో చేరానన్నాడు. కానిస్టేబుల్ నుంచి హెడ్ కానిస్టేబుల్‌గా ఎదగటంతో పాటు పలు బస్ స్టేషన్ ల పరిధిలో ఉన్నతాధికారుల మన్ననలు అందుకునేలా పనిచేశానన్నారు. ఈరోజు నా సేవలను గుర్తించి ఉత్తమ సేవా అవార్డు కు ఎంపిక చేసినందుకు ఆనందంగా ఉందని అన్నారు. ఉత్తమ అవార్డు తీసుకున్న హెడ్ కానిస్టేబుల్ కొండయ్యకు డిపో మేనేజర్ బి శ్రీమన్నారాయణ తో పాటు అధికారులు, ప్రజారాణా శాఖ ఉద్యోగులు,పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.



## కనిగిరి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం.

కనిగిరి జనవరి 26
ప్రకాశం జిల్లా కనిగిరి లో శుక్రవారం 75వ గణతంత్రదినోత్సవం ను పురస్కరించుకొని కనిగిరి ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ నందు జండావందనం కార్యక్రమం ఘనంగా జరిపారు ఈ. కార్యక్రమంలో కనిగిరి సబ్ డి ఎఫ్ ఓ పి. శ్రీనివాసరావు , ఎఫ్ ఆర్ వో కె.రామిరెడ్డి, కనిగిరి డి వై ఆర్ ఓ ఈ. తులసిరావు, పిసి పల్లి డివైఆర్ఓ ఎం.రెడ్డెనాయక్, పామూరు డివైఆర్ఓ ఏ. వెంకటసుబ్బయ్య, మరియు రేంజ్ సిబ్బంది పాల్గొన్నార

# అంగరంగ వైభవంగా 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు.

## -జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.












ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 26:
జిల్లాలో పీఎస్ సి,%ఉ%కెవిఎస్ సి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శుక్రవారం 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వేడుకగా... కన్నుల పండువగా జరిగాయి. ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ జాతీయ పతాకావిష్కరణ గావించి రాష్ట్రీయ సెల్యూట్ చేశారు.

ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్, మార్క్ ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళా రెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, బెస్త సంక్షేమ సంఘ డైరెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, ఏఎస్పీ వెంకట రాముడు, డిఆర్ఓ పుల్లయ్య, పట్టణానికి చెందిన ప్రముఖులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు డా.మనజిర్ జిలాని సమూన్ ఎస్.పి రఘువీర్ రెడ్డితో కలిసి పెరేడ్ మైదానాన్ని పరిశీలించి సాయుధ దళాల వందనాన్ని స్వీకరించారు. అనంతరం వివిధ ప్లాటూన్లు మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి.

ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టరు డా.మనజిర్ జిలాని సమూన్ సందేశమిస్తూ మన ఇంట్లో ఉన్న పిల్లలను, మన పాఠశాలలో ఉన్న పిల్లల్ని కనక దేశభక్తులుగా మార్చగలిగితే దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లవచ్చన్నారు. ఈ బాధ్యత ముఖ్యంగా తల్లిదండ్రులపై, ఉపాధ్యాయులపై వుందన్నారు. ఈ సందర్భంగా యువతకు నేను ఇచ్చే సందేశం ఏమనగా "దేశం నాకేం ఇచ్చింది... అని కాకుండా దేశం కోసం నేనేం చేస్తున్నాను" అని ఆలోచించాలన్నారు.

రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని దేశానికి వెన్నముకగా వున్న రైతన్నల సంక్షేమం కోసం వై.ఎస్. ఆర్. రైతు భరోసా పథకం క్రింద ప్రతి రైతు కుటుంబానికి ఏటా రూ.13,500ల పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 33 వేల మంది రైతు కుటుంబాలకు 218 కోట్ల రూపాయలను నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. వైయస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల కింద లబ్ది పొంది సకాలంలో రుణాలు చెల్లించిన 44 వేల 590 మంది రైతులకు 10 కోట్ల 63 లక్షల రూపాయల వడ్డీని మాఫీ చేయడం జరిగిందన్నారు.

వైయస్సార్ పింఛన్ల ద్వారా ప్రతి నెల 1వ తేదినే పింఛన్లను చెల్లించడం జరుగుతోందన్నారు. అన్ని రకాల పెన్షన్ దారులకు నెలకు రూ.3000/- లు చొప్పున ఈ జనవరి మాసం నుండి అందజేయడం జరిగింది. ఈ జనవరి మాసంలో 2 లక్షల 19 వేల మంది పింఛనుదారులకు దాదాపు 66 కోట్ల 64 లక్షల రూపాయల పింఛనును గ్రామ/వార్డు వాలంటీర్ ల ద్వార పంపిణి చేయడం జరిగిందన్నారు. అంతేకాక డిఆర్డిఏ వైయస్సార్ క్రాంతి - మెప్మాల ద్వారా స్వయం సహాయక మహిళలకు ఆర్థిక చేయూత నిచ్చేందుకు బ్యాంక్ లింకేజీ కింద 16 వేల 572 సంఘాలకు 1197 కోట్ల రూపాయలను పంపిణీ చేశామన్నారు. జగనన్న తోడు పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 89 వేల 159 మందికి 150 కోట్ల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు.. ఈ రుణం పై వడ్డీని కూడా ప్రభుత్వం లబ్దిదారునికి పూర్తిగా తిరిగి చెల్లిస్తోంది. వైయస్సార్ చేయూత ద్వారా ఏటా రూ.18,750లు చొప్పున నాలుగేళ్లలో 75 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి జీవనోపాధి మార్గాలను కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో అర్హులైన 1 లక్షా 46 వేల మందికి 272 కోట్ల రూపాయలను మహిళల ఖాతాలకు జమ చేశామన్నారు. వైయస్సార్ ఆసరా కింద జిల్లాలో 77 వేల 742 మందికి 501 కోట్ల రూపాయలను మహిళల ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు.

పేద విద్యార్థులు ఉన్నత చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో "నవరత్నాలు-నవశకం" కార్యక్రమం అమలులో భాగంగా పేదవాడి చదువుకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుందన్నారు. 2019 సంవత్సరం నుండి ఇప్పటివరకు 'జగనన్న విద్యా దీవెన' కింద జిల్లాలో 2లక్షల 36 వేల 795 మంది విద్యార్థులకు 157 కోట్ల రూపాయలు, వసతి దీవెన కింద 77 వేల 938 మంది విద్యార్థులకు 44 కోట్ల 17 లక్షల రూపాయలను విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. నవరత్నాలలో- పేదలందరికీ ఇళ్లు అనే పథకం ద్వారా జిల్లాలో 321 జగనన్న లేఔట్ లలో 46 వేల 922 గృహాలను మంజూరు చేసామన్నారు. ఇప్పటి వరకు 45 వేల 905 గృహాల నిర్మాణ పనులు చేపట్టి 24 వేల 508 గృహాలు పూర్తి చేశామన్నారు. 53 జగనన్న హౌసింగ్ కాలనీల్లో నీటి సరఫరా, అప్రోచ్ రోడ్లు, అంతర్గత రహదారులకు 4 కోట్ల 39 లక్షలు రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. పంచాయితీరాజ్ శాఖ ద్వారా రూ.166 కోట్ల అంచనాతో చేపట్టిన 415 గ్రామ సచివాలయ భవనాలలో 292 భవనాలు, రూ.86 కోట్ల అంచనాతో చేపట్టిన 394 రైతు భరోసా కేంద్రాలలో 222 ఆర్బికేలు, రూ.48 కోట్ల అంచనాతో చేపట్టిన 272 వై.ఎస్.ఆర్ విలేజ్ క్లినిక్స్ లలో 116 పూర్తయ్యాయన్నారు. ఆర్ అండ్ బి శాఖ ద్వారా జిల్లాలో 913 కోట్ల రూపాయలతో 800 కి.మీల 150 రహదారుల నిర్మాణాలు పూర్తి చేసామన్నారు. అవుకు సొరంగము-2 లో ఫాల్టుజోన్ పనులు పూర్తి చేసి 20 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరిగింది. 1758 కోట్ల రూపాయలతో గాలేరు నగరి సామర్థ్యాన్ని 11 వేల క్యూసెక్కుల నుండి 35 వేల క్యూసెక్కుల వరకు పెంచేందుకు చేపడుతున్న పనులు చురుకుగా సాగుతున్నాయన్నారు. ఇవేగాక జల్ జీవన్ మిషన్ పథకం క్రింద శాశ్వతంగా నీటి సరఫరా కోసం గ్రామీణ ప్రాంతంలోని 321 జగనన్న హౌసింగ్ లేఔట్లలో రూ. 102 కోట్లతో పనులు పూర్తి చేసి నీటిని అందించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని 1 లక్ష 28 వేల 878 గృహాలకు ఇంటింటి కొళాయి కనెక్షన్లు . వీటితోపాటు సీసీ డ్రైయిన్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు కింద డోన్ నియోజకవర్గంలో 138 గ్రామాలకు మంచినీటిని అందించేందుకు 297 కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నట్లు కలెక్టర్ వివరించారు.

నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కింద మొదటి విడతలో 439 వైద్య శిబిరాలు నిర్వహించి 2 లక్షల 37 వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 3544 మందిని మెరుగైన వైద్యం కోసం రెఫరల్ ఆస్పత్రులకు పంపించామన్నారు. రెండో విడతలో ఇప్పటివరకు 96 క్యాంపులు నిర్వహించి 48 వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 72 మందిని రెఫరల్ ఆస్పత్రులకు పంపించడం జరిగిందన్నారు. దీంతోపాటుగా పేద ప్రజలకు కార్పొరేట్ తరహా ఉచిత వైద్యం అందించాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో ఆరోగ్యశ్రీ ద్వారా గతంలో ఒక కుటుంబానికి ఉన్న 5 లక్షల రూపాయల పరిమితిని రూ. 25 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. అంతేకాకుండా క్యాన్సర్ వ్యాధికి ఎంత ఖర్చయిన ఆరోగ్యశ్రీలో ఉచితంగా చికిత్సను అందిస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీలో 3,225 వ్యాధులకు కార్పొరేట్ తరహా ఉచిత వైద్యాన్ని అందించడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు రూ 393 కోట్లు ఖర్చు చేసి 1 లక్షా 73 వేల మందికి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందించడం జరిగిందన్నారు.

నంద్యాల పట్టణ ప్రజలను ఆహ్లాద పరచేందుకు చిన్న చెరువు వద్ద పార్కును అభివృద్ధి చేసామన్నారు. అలాగే ప్యాపిలి మండలంలోని వాల్మీకి గుహలు, బేతంచెర్ల మండలంలోని బిల్ల సొరంగం గుహలను 6 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గ్రామస్థాయి నుంచి క్రీడాకారులను ప్రమోట్ చేయాలన్న లక్ష్యంతో గత డిసెంబర్ 26 నుండి 47 రోజుల పాటు సచివాలయం, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో లాంటి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని శాసనసభ్యులు సచివాలయాల వారీగా ఇంటింటికి వెళ్లి స్థానిక సమస్యల పై దృష్టి సారించి వాటి పరిష్కారం కోసం రూ.20 లక్షల నిధులను మంజూరు చేస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 1954 పనులు మంజూరు చేసి 31 కోట్ల 34 లక్షల రూపాయలతో 664 పనులు పూర్తి చేసామన్నారు.

అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులకు, ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంషా పత్రాలు అందచేశారు. అంతకుముందు దిశ, డిఆర్డిఏ, డ్వామా, ఎస్సీ కార్పొరేషన్, హౌసింగ్, వ్యవసాయం, స్త్రీసంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, పర్యాటక శాఖ, వైద్య ఆరోగ్యం, ఉద్యాన వనం, సూక్ష్మ సేద్యం, సివిల్ సప్లైస్, అగ్నిమాపక తదితర శకటాలను ప్రదర్శించి ఆహూతులను ఆకట్టుకున్నాయి. అలాగే సంబంధిత శాఖలు ప్రదర్శించిన ఎక్సిబిషన్ స్టాళ్లను అతిథులు సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించిన పాఠశాల విద్యార్థులకు, శకటాల ప్రదర్శనకు, ఎగ్జిబిషన్ స్టాల్స్ కు బహుమతులు అందచేశారు.

# కాళేశ్వరంపై దర్యాప్తునకు సిద్ధం

**-హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసిన సిబిఐ**

**- విచారణ ఫిబ్రవరి 2కు వాయిదా వేసిన కోర్టు**

హైదరాబాద్,జనవరి26 :
కాళేశ్వరం ప్రాజెక్టు దర్యాప్తుపై సీబీఐ అధికారులు హైకోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. కౌంటర్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలోని అక్రమాలపై దర్యాప్తుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వం గానీ ఆదేశిస్తే దర్యాప్తు చేస్తామని అధికారులు పేర్కొన్నారు. దర్యాప్తునకు అవసరమైన వనరులు, సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలన్నారు. అదనపు ఎస్పీ, ముగ్గురు డీఎస్పీలు, ఆరుగురు ఇన్స్‌పెక్టర్లు, 4గురు ఎస్ఐలతో పాటు సిబ్బంది కావాలన్నారు. సీబీఐ అధికారుల కౌంటర్‌ను పరిశీలించిన న్యాయస్థానం ఫిబ్రవరి 2న మరోసారి విచారణ చేస్తామని పేర్కొంటూ తదుపరి విచారణ ఆరోజుకు వాయిదా వేసింది. హైకోర్టు ఆదేశిస్తే కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలపై దర్యాప్తు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీబీఐ తెలిపింది. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు తమకు ఎలాంటి సమాచారం లేదని, ఉత్తర ప్రత్యుత్తరాలు జరగలేదని హైకోర్టుకు తెలియజేసింది. కాళేశ్వరంలో అవినీతిపై దర్యాప్తు చేయాలని ఫిర్యాదు చేసినా సీబీఐ నుంచి స్పందన లేదని పేర్కొంటూ న్యాయవాది రామ్మోహన్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై సీబీఐ హైదరాబాద్ విభాగం హెడ్, ఐపీఎస్ అధికారి డీ కళ్యాణ్ చక్రవర్తి తన కౌంటర్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు నిధులు రుణాలుగా ఇచ్చిన బ్యాంకుల కన్సార్షియం నుంచి సైతం ఎలాంటి ఫిర్యాదు అందలేదని హైకోర్టుకు తెలిపారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందన్న ఆరోపణలపై నేరుగా జోక్యం చేసుకుని దర్యాప్తు చేసే అంశంపై సీబీఐకి పరిమితులు ఉన్నాయని, దాన్ని దృష్టిలో పెట్టుకుని ఫిర్యాదులపై స్పందించలేదని పేర్కొన్నారు. పిటిషనర్ అందజేసిన ఫిర్యాదుపై పరిశీలన జరుపుతున్నామని, ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వ పాత్ర ఏంటని తేలాల్సి ఉందన్నారు. కేవలం రాష్ట్ర ఉద్యోగులే ఉంటే నేరుగా జోక్యం చేసుకోవడానికి తమకు అవకాశం ఉండదని తెలిపారు.



# మెట్రో రెండో దశకు సిఎం ఆమోదం

**- 70కిలోమీటర్లకు ప్రతిపాదనలు సిద్ధం: మెట్రో ఎండి**



హైదరాబాద్,జనవరి26
మెట్రో రైలు రెండో దశ విస్తరణ ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపినట్లు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి శంషాబాద్ విమానాశ్రయాన్ని అనుసంధానం చేస్తూ 70 కిలోమీటర్ల మేర రెండో దశలో విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. దీనికి సంబంధించిన ట్రాఫిక్ సర్వేలు, డీపీఆర్‌ల తయారీ శరవేగంగా జరుగుతున్నట్లు చెప్పారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మెట్రో రైలు భవన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం హైదరాబాద్ మెట్రో రైలు ప్రగతిని సంస్థ ఎండీ వివరించారు. ఫేజ్-2లో చేపట్టబోయే మెట్రో సేవలు రాజధానిలోని అన్ని వర్గాలకు అందుతాయని వెల్లడించారు. సంస్థ ఇంజినీర్లు, ఉద్యోగులు తమను తాము పునరంకితం చేసుకోవాలని, వినూత్న మార్గంలో కొత్త శక్తితో పనిచేయాలని ఎన్వీఎస్ రెడ్డి కోరారు.